తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
22 నవంబర్ 2025
పేజీలు : 10
Follow :

## ముంపు బాధితులకు
# ప్రభుత్వం అండ

- రైతుల పంటనష్టంపై వెంటనే చర్యలు
- ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు
- నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**అచ్చంపేట నవంబర్ 21 (జనం సాక్షి)** మండల పరిధిలోని మర్లపాడు తండా గ్రామాన్ని శుక్రవారంజిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ పి అమరేందర్, అధికారులతో కలిసి సందర్శించి గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. నక్కలగండి ప్రాజెక్టు ముంపు ప్రభావానికి గురయ్యే నక్కలగండి తండా, మర్లపాడు తండా, కేశ్య తండా, మన్నేవారిపల్లి గ్రామాల ప్రజలకు పునరావాసం, పునర్నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రకటించారు. ముంపు ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, అక్కడి ప్రజలతో సమావేశమై వారి అవసరాలు, అభిప్రాయాలు, పునరావాసంపై ఉన్న సందేహాలను వివరంగా తెలుసుకున్నారు. ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ముఖ్యమని, ముఖ్యమంత్రి సూచనల ప్రకారం ప్రతి కుటుంబం, ప్రతి రైతు, ప్రతి తండాకు న్యాయం జరిగేలా యంత్రాంగం పనిచేస్తుందని గ్రామస్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తండాల్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరిపి, తమ పరిధిలో చేయాల్సిన పనులను ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పూర్తిగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. పునరావాసానికి సంబంధించిన ప్రతీ పని పారదర్శకంగా, వేగంగా జరిగేలా స్వయంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ప్రజలు ప్రధానంగా తమ భవిష్యత్ నివాస మిగతా13లో

## మహిళలకు
# సారే పంపిణీ

**మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం**

**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి బ్యూరో నవంబర్ 21 జనం సాక్షి** ఉక్కు మహిళా, మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలోని మహిళలకు సారే ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లాలో చీరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం పెద్దమందడి మండలంలో ప్రారంభించగా శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 15 మండలాలు ఉండగా మొదటగా తన స్వంత మండలం పెద్దమందడి లో ప్రారంభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని గ్రామీణ మహిళా సంఘాల సభ్యులకు 89 వేల పైచిలుకు చీరలు వచ్చాయని, మున్సిపాలిటీలకు మరో 40 వేల చీరలు మిగతా13లో

# పీర్లగుట్టపై కమ్యూనికేషన్ రిపీటర్ భవనం

- పోలీసింగ్‌కు సాంకేతిక బలం
- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి






# సత్యసాయి సేవలు అమోఘం

**విద్యార్థులకు చలి నుంచి రక్షణగా బ్లాంకెట్స్ , రగ్గుల పంపిణీ**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలతో ముందుకు రావాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 21 (జనం సాక్షి ):** ప్రభుత్వ విద్యార్థుల సంక్షేమ కోసం సత్యసాయి ట్రస్ట్ సేవా దృక్పథం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో సత్యసాయి సేవా సమితి మెదక్ వారు కలెక్టర్ కార్యాలం లో పనిచేసే హౌస్ కీపింగ్ చిరు మహిళా ఉద్యోగులకు,చీరలు ,ప్రభుత్వ విద్యార్థుల సంక్షేమం కోసం చలి నుండి రక్షణగా రగ్గులు, బ్లాంకెట్స్ జిల్లా కలెక్టర్ వారికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ *మిగతా 13లో..*

## భూభారతి
# దరఖాస్తులను పరిష్కరించాలి



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 21 (జనం సాక్షి)** పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను నిబంధనల మేరకు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో భూ-భారతి, మీ-సేవ దరఖాస్తులు,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ఎఫ్-లైన్ పిటిషన్లపై మండలాల వారీగా తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు. ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులు ఆరు నెలలు దాటిన వాటిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వెంటనే పూర్తి స్థాయిలో పరిష్కరిం చాలన్నారు. ఆర్డీఓ, తహసీల్దార్ల లాగిన్‌లలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన *మిగతా 13లో..*

## పొగ మంచు వేళ జాగ్రత్తలు అవసరం

- కృష్ణ ఎస్సై ఎస్ ఎమ్ నవిద్

**కృష్ణ, నవంబర్ 21 (జనం సాక్షి):** పొగ మంచు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పౌరులు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం పూట కనిపించే ఘనమైన మంచు కారణంగా విజిబిలిటీ తగ్గిపోవడంతో రహదారులపై ప్రమాదాలు సంబంధించి సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అత్యవసరల కారణం తప్పితే ఉదయం ఎనిమిది గంటల్లోపు ప్రయాణం వాయిదా వేసుకో వడం మంచిది అన్నారు. మంచి ఎక్కువగా కురిసే సమయంలో తప్పనిసరిగా వాహనాలు హెడ్ లైట్ ఆన్ లో ఉంచడం వేగాన్ని తగ్గించడం రహదారిపై దూరం పాటించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని కృష్ణ మండల ఎస్సై ఎస్ ఎమ్ నవిద్ సూచించారు. వాహనాలకు లైట్ ఇండికేటర్ సరిగా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలి రోడ్ లైన్ మారుతున్న సమయంలో లేదా.. మలుపులు ఉన్నా చోట.. ఇండికేటర్స్ వేయడం ద్వారా ఇతర వాహనదారులను అలర్ట్ చేయొచ్చు దీనివల్ల అనుకోకుండా జరిగే ప్రమాదాలను తగ్గించవచ్చు. కార్లు, ద్విచక్ర వాహనాలపై వెళ్ళె వారు సాధ్యమైనంతవరకు అర్ధరాత్రి, తెల్లవారుజాము, ప్రయాణాలు మానేయడం మంచిది. రోడ్డుపై ఎక్కడపడితే, అక్కడ పార్కింగ్ చేయకూడదు. ఒకవేళ రోడ్డు పక్కన పార్కింగ్ చేయాల్సి వస్తే ఇండికేటర్స్ ను ఆన్ వేయాలి రోడ్డు బే, పెట్రోల్ బంకుల వద్ద ఆగడం మంచిది. ముఖ్యంగా జాతీయ రహదారి మార్గంలో ప్రయాణించేవారు మరింత అప్రమత్తంగా ఉండాలి నియమ నిబం ధనలో పాటిస్తేనే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసులు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.




## చెకుముకి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

- జీనియస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**సదాశివపేట నవంబర్ 21(జనం సాక్షి)** మండల స్థాయి చెకుముకి పోటీల్లో జీనియస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శుక్రవారం మండల స్థాయి చెకుముకి పోటీలను పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ లో నిర్వహించారు. పోటీల్లో జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ విద్యార్థులు రోషన్ రెడ్డి, తహేరా యూసుఫ్, ఖాజా మొయినుద్దీన్ లు ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. సదాశివపేట పట్టణ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థాయి విజేతలుగా నిలిచిన జీనియస్ స్కూల్ విద్యార్థుల కు మండల విద్యాధికారి శంకర్ అభినందించి ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు.

**చెకుముకి పోటీల్లో శ్రీ బలరామయ్య విద్యార్థుల ప్రతిభ**

**- అభినందించిన కరస్పాండెంట్ సామల బాలరాజు**

**ఉర్కొండ నవంబర్ 21, (జనం సాక్షి)** ఉర్కొండ మండల కేంద్రంలో నిర్వహించిన చెకుముకి పోటీలలో శ్రీ వెంకట బలరామయ్య పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. అందులో తరుణ్ (10వ) ,నాగ వైష్ణవి (9వ),అశ్విత( 8వ) జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్ రాజు విద్యార్థులను అభినందించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్ ,వైస్ ప్రిన్సిపాల్ రామ్ పెరుమాండ్ల ,సైన్స్ టీచర్లు మల్లేష్ ,ఖదర్ విద్యార్థులు పాల్గొన్నారు.




## 26న సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణోత్సవం

**ఉత్సవ మూర్తుల పల్లకి సేవ,ఊరేగింపు**

**వ్యవస్థాపక ధర్మకర్త భూదానం జీ.వి. సుబ్బారావు**





**నాగర్ కర్నూల్, నవంబర్ 21(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డ కాలనీలో గల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 26న బుధ వారంనాడు సుబ్రహ్మణ్యం షష్టి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజల అనంతరం శ్రీ వల్లి, దేవసేనతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఉదయం 10.30 గంటలకు నిర్వహి స్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త భూదానం జి.వి. సుబ్బా రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమ స్వగృహం శ్రీనగర్ కాలనీ నుండి దేవాలయం వరకు ఉదయం 9 గంటలకు స్వామి వార్ల పల్లకిసేవ, ఉత్సవ మూర్తుల ఊరేగింపు కార్యక్రమం మేళ తాళాలు, చంద్రకల్ చిదుతల భజన బృందం, సుబ్రహ్మణ్య మహిళల కోలాట బృందం నృత్యాలతో, భజన బృందం వారి భజనలతో, భక్తులతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. ఆలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేకంగా అభిషేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పూజలు మరియు కళ్యాణంలో పాల్గొన్న భక్తులు ఆలయ పూజారి నర్వ వెంకటేశ్వర శర్మను నేరుగా లేదా సెల్ నెంబర్ లో 9505403907 సంప్రదించాల న్నారు. జన్మ రిత్యా ఆశ్లేష నక్షత్రం ఉన్నవారు, కళ్యాణం కానివారు, సంతానం కానీ దంపతులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొనాలని కోరారు. కళ్యాణోత్సవం అనంతరం పాల్గొన్న భక్తులందరికీ సామూహిక అన్న ప్రసాద పంపిణీ ఉన్నట్లు ఆయన తెలిపారు.

## శంభునికుంటను కబ్జాదారుల నుండి కాపాడాలి

**చెత్తను,పిచ్చి మొక్కలను తొలగించాలని సిపిఎం నిరాహార దీక్షలు**

**అమీన్పూర్, నవంబర్ 21 (జనం సాక్షి)** అమీన్పూర్ పట్టణ పరిధిలోని బీరంగూడలో ఉన్న శంభునికుంటను కబ్జాదారుల నుండి కాపాడి ప్రజలందరికీ ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో శంభునికుంట వద్ద శుక్రవారం చేపట్టిన నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను, చెరువులు, కుంటలను కబ్జాలు చేస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు అవినీతి సొమ్ముకు ఆశపడి చూసి చూడనట్లుగా వ్యవరిస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం పట్టించుకోలేదు కనీసం ఈ ప్రభుత్వమైనా పట్టించుకోని కాపాడుతుందని ఆశించారు ప్రజలు కానీ గత ప్రభుత్వ విధానాలనే ఈ ప్రభుత్వం కూడా ఆచరిస్తుందని అన్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటల పరిరక్షణకు అమీన్పూర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తున్నామని అన్నారు. శంభునికుంట విషయంలో హైడ్రా అధికారులకు, జిల్లా కలెక్టర్ కు,స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. 1500 మంది ప్రజల సంతకాలను సేకరించి కలెక్టర్ కు అందించడం జరిగిందన్నారు. అయినా స్పందించడం లేదన్నారు. అందుకోసమే ఈరోజు పార్టీ ఆధ్వర్యంలో నిహారదీక్ష చేస్తున్నామని ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. సిపిఎం నాయకులు నర్సింహారెడ్డి, నాగేశ్వరరావు, పాండురంగారెడ్డి, లలిత, శ్రీనివాస్ రెడ్డి, జార్జ్, సునీత, పద్మావతి, మల్లేశ్వరి, లావణ్య, వీరస్వామి, మణిరాజు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## సీనియర్ మేట్లను అసిస్టెంట్లుగా గుర్తించాలి



**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింలు**

**మునిపల్లి, నవంబర్ 21(జనం సాక్షి)** ఉపాధి హామీ లో పనిచేస్తున్న సీనియర్ మేట్లను అసిస్టెంట్లుగా గుర్తించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన మునిపల్లి లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మునిపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ... మహాత్మా గాంధీ ఉపాధి హామీలు పనిచేస్తున్న సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని కోరారు. ప్రత్యేక అధికారుల పాలనలో ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు మంచినీటి సమస్య పరిష్కరించలేకపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు,మూడు సంవత్సరాల నుండి పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలని,ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు ప్రతి నెల మొదటి వారంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించా లని, ఉపాధి హామీని సక్రమంగా నడిపించాలని అన్నారు. ఈ కేవైసీ పేరుతో అనేకమంది కూలీలను ఉపాధి హామీ నుండి దూరం చేయడం సరైనది కాదని అన్నారు. అనం తరం ఎంపీఓకు వినతి పత్రం అందజే శారు. కార్యక్రమం లో నాగేష్, కుమార్, రవి, నరేష్,నర్సింలు, మహిపాల్, నర్సింలు, సునీత,అంజయ్య,కీర్తి,కృష్ణ, గంగారాం,హరి, వీరయ్య, మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు మృతి

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నివాళులు**

**సదాశివపేట నవంబర్21(జనం సాక్షి)** మండల పరిధి ఆరూర్ గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోల బస్వరాజు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఈ ఘటన తెలిసిన వెంటనే హుటాహుటిన బస్వరాజు ఇంటికి చేరుకున్నారు ఎమ్మెల్యే చింత ప్రభాకర్. బస్వరాజు పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కి బస్వరాజు దీర్ఘకాలం పాటు క్రమశిక్షణ కార్యకర్తగా, నాయకుడిగా సేవలందించరని,ఆయన మరణం పార్టీకి, స్థానిక ప్రజలకు తీరని లోటు అని పేర్కొన్నారు. బస్వరాజు ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, చీల మల్లన్న,గ్రామ మాజీ ఎంపీటీసీలు అల్లం లలిత, శివ కుమార్, బిఆర్ఎస్ నాయకులు ముద్ద నాగ నాథ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి రవి గౌడ్,మాజీ ఉప సర్పంచులు లక్ష్మణ్ గౌడ్, మల్లికార్జున్, గ్రామ శాఖ అధ్యక్షుడు పాండు రంగ రాజ్,నాయకులు అప్పర్,మాధవ్ గౌడ్, సంగమేశ్వర్, యాదగిరి పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**కొత్త అక్రిడిటేషన్ కార్డులు వెంటనే అందించాలి**

**ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు ఇవ్వాలి**

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్**



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 21 (జనం సాక్షి)**
అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్ అన్నారు. శుక్రవారం టీడబ్ల్యూజేఎఫ్ ఆద్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్క రించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలికంగా పనిచేస్తున్న దన్నారు. వేలాది మంది సభ్యత్వం కలిగిన ఫెడరేషన్, సుదీర్ఘంగా పెండింగ్లో ఉన్న ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం తదితర సమస్యలపై ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నదని, వినతిపత్రాలు, దరఖాస్తులు ఇస్తూ ముఖ్యమంత్రి, మంత్రులు, కలెక్టర్ల దృష్టికి తెస్తున్నదని తెలిపారు. ఇండ్లస్థలాల సమస్య ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉంటున్నదని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ లోని వేయి మంది జర్నలిస్టులకు ఇండ్లస్థలాలను కేటాయించిందని, అందుకు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి అశేష జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కానీ సుప్రీంకోర్టు తీర్పుతో సమస్య మళ్ళీ మొదటికొచ్చిందని, ఈనేపథ్యంలో జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్, న్యాయ, రెవెన్యూ, సమాచార, జీఏడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దండు ప్రభు, జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్, శరత్ బాబు, బాల్ రాజ్, పటాన్ చెరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సత్యం, శ్రీనివాస్, సంగారెడ్డి డివిజన్ జనరల్ సెక్రెటరీ సీహెచ్.రాజు, దస్తగిరి, ప్రవీన్ కుమార్, వీరేశం, దయానందం, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## అండర్ -17 రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ క్రీడకు ఎంపిక

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 21 (జనం సాక్షి)**
రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ ఎంపిక అయినా 10వ తరగతి పి.శివను పాఠశాల డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థి శివ 10వ తరగతి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తరఫున బాస్కెట్బాల్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని ఎస్ జి ఎఫ్ 69 ఎస్.ఆర్.విద్యానికేతన్ పాఠశాల నందు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బాస్కెట్బాల్ క్రీడాకారులను ఎంపికలో భాగంగా క్రీడాకారులను ఉత్తమ క్రీడాను కనపరిచిన వారిని జిల్లా తరఫున ఎంపిక చేసుకోవడం జరిగినది. అందులో భాగంగా ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల కు చెందిన విద్యార్థి పి. శివ ఎంపిక పట్ల ఆనందం వ్యక్తం చేసిన పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు వేటిపై మక్కువ ఉందో వాటిని మనం అందించడంలో ముందు ఉంటే విద్యార్థులు ఎంత కష్టమైనా సరే గెలవాలని కసి పట్టుదల వారిని ఇంకో స్థాయిలో నిలబెడుతుందని పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్ లు వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్,అనిల్,అరుణ్ లను కూడా అభినందనలు తెలియజేశారు.

## భూములు కోల్పోతున్నాం... న్యాయం చేయండి..

**- ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను కలిసిన రైతులు**

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 21 (జనం సాక్షి)**
కొండాపూర్ మండలం మునిదేవునిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 92లో టి జి ఐఐ సి ద్వారా పరిశ్రమ ఏర్పాటు కారణంగా భూములు కోల్పోతున్న రైతులకు తగిన పరిహారం ఇవ్వాలని శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు...
పరిశ్రమల లో కోల్పోతున్న భూముల మీదనే కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, భూములు తీసుకుంటే కొన్ని కుటుంబాలు రోడ్డున పడతాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. భూములు కోల్పోతున్న వారికి పరిహారం తెలియజేసిన తరువాతే భూమిని సర్వే చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని,అలాగే ఒక ప్లాట్ ఇవ్వాలని ,సాగులో ఉన్న భూమికి సాధనంగా పరిహారం చెల్లించాలని .ఎట్టి పరిస్థితుల్లో కెమికల్ కంపెనీలు ఏర్పాటు చెయ్యోదని తెలిపారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ పరిశ్రమలో కోల్పోతున్న భూములు పూర్తిగా సాగు చేస్తున్నటువంటి భూములని, వారికి సరైన పరిహారం చెల్లించకుంటే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని కలెక్టర్ కు వివరించినట్లు ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. గ్రీన్, ఆరెంజ్‌లో ఉన్నందున కెమికల్ పరిశ్రమలు ఏర్పాటు చేయమని ఎమ్మెల్యే కు కలెక్టర్ తెలిపినట్లు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. స్థానికులు ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కొండాపూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ చంద్రయ్య, రైతులు ఉన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి



**- బిజెపి రాష్ట్ర నాయకులు జనార్దన్ రెడ్డి**

**ఉర్కొండ నవంబర్ 21 (జనం సాక్షి) :** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. ఊరుకొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎలక్షన్ల సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎలక్షన్లలో బిజెపి బలపరిచిన అభ్యర్థులు అందరూ తమ తమ గ్రామపంచాయతీలలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అటువంటి పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు వైఫల్యాలని ప్రజలు ప్రజలకు వివరించాలని సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి పరశురాం, రాములు , కానుగుల బుచ్చయ్య ,ప్రవీణ్ రెడ్డి, అఖిల్, కొమ్ము శీను, లక్ష్మణ్ గౌడ్ , శివ , గణేష్ , ఆంజనేయులు , మల్లేష్, కిట్టు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి హుండీ లెక్కింపు



**మల్దకల్ నవంబర్ 21 (జనంసాక్షి)**
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ, దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించగా రూ .21,82,936లు ఆదాయం లభించినట్లు వారు తెలిపారు. గత ఏడాది రూ. 18,41,990 రాగా ఈసారి రూ 3,46,946 ఆదాయం లభించినట్లు వారు తెలిపారు. అలాగే చింతల ముని రంగస్వామి దేవాలయం ఆదాయం రూ. 34,630 రాగా గత ఏడాది రూ .14 ,760 టు ఈసారి రూ. 19,875 ఆదాయం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ వి సేవా సంఘం నుండి 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వారికి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈఓ సత్య చంద్రారెడ్డితీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరరావు, రంగనాథ్, సీతారాంరెడ్డి, పద్మా రెడ్డి, రాముడు, వీరన్న, వాల్మీకి పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవం



**జడ్చర్ల, నవంబర్ 21 (జనంసాక్షి):** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని బూరెడ్డిపల్లి మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత హాజరై కేక్ కట్ చేసి మత్స్య కారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మత్స్య సహకార సంఘం కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు నర్సింలు, మాజీ సర్పంచ్ వెంకటేష్, సత్యయ్య, మల్లె బోయిన్ పల్లి పిఏసిఎస్ చైర్మన్ మల్లేష్, సంఘం ఉపాధ్యక్షులు రంగయ్య, కార్యదర్శి ఆంజనేయులు, డైరెక్టర్లు రాము, కాశన్న, శివ, ఆంజనేయులు, నర్సింలు, రమేష్, రవి, బాలకృష్ణ, సాయిలు, రవికుమార్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోష్నకు కంటి ఆపరేషన్ చేయిస్తా

**- కరోల్ల స్వప్న భాస్కర్**

**రేవల్లి, నవంబర్ 21 (జనంసాక్షి)**
గోపాలపేట మండల కేంద్రానికి చెందిన మదారు దాసు కూతురు జ్యోష్నకు (11) రెండు కళ్ళకు ఆపరేషన్ చేయించారు. అయిన కంటి చూపు సరిగ్గా కనబడటం లేదు. కుడి కన్ను మాత్రం కొంచెం కనిపిస్తుంది. విషయం తెలుసుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్ అమ్మాయిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు దగ్గరగా ఉండి ఆపరేషన్ చేయించే భాధ్యత తీసుకుంటానని హామీ ఇవ్వడమే కాకుండా, హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్‌లో గల ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు డాక్టర్ అనుమతి తీసుకున్నారు.





## కేజీబీవీలో హెల్త్ క్యాంప్

**మల్దకల్ నవంబర్ 21 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారంప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ స్వరూపారాణి ఆధ్వర్యంలో క్యాంపుని నిర్వహించారు. స్వస్థతతో ఉన్న విద్యార్థినులకు పరీక్షలు ఆరోగ్యనిర్వహణలో స్క్రీనింగ్ అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ క్యాంపులో ఎక్కువ ఇబ్బంది ఉన్న వాళ్లకు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగింది. ఈ క్యాంపులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది కేజీబీవీ ఎస్ ఓవిజయలక్ష్మి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు. చేతుల శుభ్రత,పోషకాహారం రక్షిత తాగునీరు,వ్యక్తిగత పరిశుభ్రత, రజస్వలపరిశుభ్రత, కాలానుగుణంగా వచ్చే వ్యాధులుమలేరియా,డెంగ్యూ, టైఫాయిడ్, మెదడు వాపు వ్యాధుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుంది

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**



**గద్వాల నడిగడ్డ,నవంబర్ 21(జనం సాక్షి)** జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జి. కృష్ణయ్య ఎ.ఆర్.ఎస్సై గా పదోన్నతి పొందిన నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాల యంలో ఎస్పీ టి. శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ కొత్తగా పదోన్నతి పొందిన అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ కు స్టార్ తొడిగి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితం లో పదోన్నతి ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా విధుల పట్ల మరింత బాధ్యతను కూడా పెంచుతుంది. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. వెంకటేష్, ఆర్.ఎస్సై విజయభాస్కర్, పాల్గొన్నారు.

# చర్ల గార్లపాడులో వరిరకం క్షేత్ర దినోత్సవం

**మల్దకల్ నవంబర్ 21 (జనంసాక్షి)**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా చేపట్టిన గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మల్దకల్ మండలం చెర్లగార్లపాడు గ్రామంలో ఆర్ఎన్ఆర్ 15048 వరిరకం క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం ఎం కడసిద్దప్ప, శాస్త్రవేత్త మాట్లాడుతూ నాణ్యమైన విత్తనం రైతు స్థాయిలో విత్తనోత్పత్తి పెంపొందించే ఉద్దేశంతో జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం నిర్వహించి దానిలో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం వారు జోగులాంబ గద్వాల జిల్లాలో వరి,జొన్న కిట్ల గురించి వివరంగా విత్తనోత్పత్తి చేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెళకువలు గురించి వివరించారు. ఆర్ఎన్ఆర్ 15048 వరిరకం వాటి లక్షణాలు తెలియజేశారు. విత్తనోత్పత్తి చేసిన రైతులు తప్పకుండా తనతో పాటు ఇతర రైతులకు కూడా ఈ విత్తనాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంశంకర్,డాక్టర్ ఏ.శ్రీరామ్,డా.ఆదిశంకర్,మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్,విస్తరణ అధికారులు కిషోర్ కుమార్,ఖాజాభాష, మేఘన,రాహుల్,విత్తనోత్పత్తి రైతులు కర్రన్న,రమేష్,గ్రామ రైతులు 15 మంది పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజమే మన అందరి లక్ష్యం

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**





**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 21(జనం సాక్షి):** డ్రగ్స్ గంజాయి రహిత సమాజం నిర్మించడం మన అందరి సామూహిక బాధ్యత అని ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నషా ముక్తా భారత్ అభియాన్' కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ముందుగా భరతమాత చిత్ర పటానికి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు, యువతకు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల దుష్ప్రభావాలు ,వాటి నియంత్రణపై సమగ్ర అవగాహన కల్పిస్తూ ప్రొజెక్టర్ ద్వారా షార్ట్ ఫిలిం వీడియోస్ ప్లే చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నార్కోటి డ్రగ్ అనేది ఒక టెర్రరిస్ట్ లాంటిది అని దేశం మొత్తం నాశనం చేస్తుందని తెలిపారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగం చేస్తూ కనిపించినట్లయితే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా డయల్ 100కు వెంటనే సమాచారం అందించాలని కోరారు కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజశేఖర్ ,సీఐ శివశంకర్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు,సునీత, బజరంగ్ దళ్ అధ్యక్షుడు వడ్ల శ్రవణ్, కార్యదర్శి కన్న శివకుమార్, నగర అధ్యక్షుడు మురళి బట్టడ్, ఏబీవీపీ కన్వీనర్ నరేష్, వెంకటరమణ వెంకటేష్ ఆకాష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**బీసీలకు చట్టసభలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బీసీ సంఘం నాయకులు నిరసన**

**అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతి**



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 21 (జనం సాక్షి)**

రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీలకు రాజకీయంగా విద్యాపరంగా చట్టసభలలో ఉద్యోగపరంగా 42 శాతం కల్పించాలనిశుక్రవారం బీసీ సంఘం నాయకులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వై. అశోక్ కుమార్, ప్రభు గౌడ్ లు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రానున్న ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో వైస్ చైర్మన్ కుమ్మరి సాయిలు, వర్కింగ్ చైర్మన్ గోకుల్ కృష్ణ, మహిళా కన్వీనర్ లక్ష్మి, కోకన్వీనర్లు సుధాకర్ గౌడ్, సుదర్శన్ గౌడ్ ,తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు సాయి భాష, విశ్వపతి సాయి, చారి, రమేష్ యాదవ్, నాగరాణి, మంజుల గౌడ్ ,మంగ గౌడ్ ,మానస, లత ,శ్రుతి గౌడ్ అరుణఎం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ చపుత్ర 56 మంది యువకుల్ని పట్టుకుని కౌన్సిలింగ్

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 21(జనం సాక్షి):** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ పరిధిలో గురువారం రాత్రి, లోకల్ పోలీసులు, ప్రత్యేక దళాలు ఆపరేషన్ చపుత్ర కార్యక్రమాన్ని నిర్వహించి కాలనీలో, హోటల్, షాపుల ముందల, పబ్లిక్ ప్లేసుల వద్ద అనుమానాస్పదంగా గుమికూడియువతీ-మహిళలకు అసౌకర్యం కలిగించేలా తిరుగుతున్న వారు నారాయణపేట నుండి 26, మక్తల్-18,మరికల్ -07, కోస్గి - 5 మంది మొత్తం 56 మంది యువకులను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు.

అనంతరం వారందరికి మహిళల పట్ల గౌరవం, ఈవ్ టీజింగ్ - హరాస్మెంట్‌పై చట్టపరమైన శిక్షలు, బాధ్యతాయుత ప్రవర్తన, యువత భవిష్యత్తుపై ప్రభావం వంటి అంశాలపై యువతకు వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో చైతన్యం కల్పిస్తూ, ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి యువకులే రాబోయే భావితరాలకు బాటసారులని అలాంటి యువత నేడు అర్ధరాత్రి వరకు కాలనీలలో విచ్చలవిడిగా తిరుగుతూ దారిన పోయే వారిపై అనుచిత వాక్యాలు చేస్తూ తమ విలువైన బంగారు సమయాన్ని వృధా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత తమకున్న సమయాన్ని వృధా చేసుకుంటే భవిష్యత్తు అంధకారమవుతుందని కావున తమకున్న ప్రతి ఒక్క నిమిషాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగి సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు. జిల్లా పరిధిలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృత్తమైతే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అలాగే జిల్లా పరిధిలో మహిళల భద్రత మా ప్రథమ బాధ్యత ఎవరి నుంచైనా వేధింపులు జరిగితే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు యువకులు చట్టాన్ని గౌరవించి, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని,తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై గమనిస్తూ ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.ఆపరేషన్ చపుత్ర లో పట్టుబడ్డ 56 మంది యువతకు ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించి కౌన్సిలింగ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే కేసులు నమోదు చేస్తామని అన్నారు.







# ఘనంగా తోపాజి అనంత కిషన్ జన్మదిన వేడుకలు

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 21 (జనం సాక్షి)** ప్రజలను ఆదుకునే ప్రజల ఆత్మీయుడు వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శితో పాజి అనంత కిషన్ జన్మదిన వేడుకలు సంగారెడ్డి పట్టణంలోని స్థానిక ఐబీ ప్రాంగణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆర్యవైశ్య కుల బాంధవులు, మిత్రులు మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జార్జ్ మ్యాథ్యూస్, ఆధ్వర్యంలో కేక్ కట్, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్యవైశ్య కుల బాంధవులు తోపాజి అనంత కిషన్‌కు జన్మదిన



శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోపాజి హరీష్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



**మల్దకల్ నవంబర్ 21 (జనంసాక్షి)** మల్దకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా ఉద్యానశాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్,సహకార శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం మల్దకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఉదయం 11 గంటలకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ అక్బర్ మాట్లాడుతూ పామ్ ఆయిల్ కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయల విదేశీ మారకద్రవ్యాన్ని ఖర్చు చేస్తున్నందున దాన్ని తగ్గించుకునేందుకు ఆయిల్ ఫామ్ సాగుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయన్నారు. కొద్దిపాటి పెట్టుబడితో రైతులు ఎక్కువ శాతం సబ్సిడీతో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వాలు సహకరిస్తున్న దరిమిలా,ఆసక్తి ఉన్న రైతులు ఇప్పటికే ఫామ్ ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులు కూడా తమకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి అధికారులతో నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా అధికారి శ్రీనివాస్,సిఇఒ వెంకటేశ్వర్ రెడ్డి,ఆయిల్ పేడ్ జిల్లా ఇన్చార్జి శివనాగిరెడ్డి, ఉద్యాన శాఖ డివిజన్ అధికారి యమ్.రాజశేఖర్,ఉద్యాన విస్తారణ అధికారి మేఘరెడ్డి, ఆయిల్ పెడ్ గద్వాల మండల ఫీల్డ్ ఆఫీసర్ శశిధర్ గౌడ్, మేఘనాథ్,మంజునాథ్, ఏఈఓ రాహుల్ పైలెట్ రైతులు పాల్గొన్నారు.



# కేతకి హుండీ ఆదాయం 33.66 లక్షలు

**ఝరాసంగం,నవంబర్21 (జనం సాక్షి):**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 85 రోజులకు గాను రూ. 33 లక్షల 66 వేల 477 రూపాయల (33,66,477) ఆదాయం వచ్చింది. తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో స్వామి వారి హుండీలో వేసిన నగదు, నాణేలు లెక్కించారు.భక్తులు సమర్పించిన బంగారు వెండి ఆభరణాలను తిరిగి హుండీ లోనే వేశారు.నరసింహ సేవాసమితి హైదరాబాద్ సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, లెక్కింపులో పాల్గొన్నారు.హుండీ లెక్కింపు పర్యవేక్షకులుగా దేవాదాయ శాఖ అధికారి రంగారావు ఉన్నారు.ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప, ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, పాలకమండలి సభ్యులు,కే.మల్లయ్య స్వామి,శివ కుమార్,నవాజ్ రెడ్డి, మల్లప్ప, బసయ్య స్వామి,ఝరాసంగం ఎస్.ఐ లు క్రాంతి కుమార్ పాటిల్,నారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి : ఎస్ఐ



**హత్నూర, నవంబర్ 21 (జనం సాక్షి)** : వివిధ కారణాల వల్ల ఇరువురి మధ్య తలెత్తిన వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి సూచించారు. మండలంలోని కోడిపాక గ్రామాన్ని శుక్రవారం వారు సందర్శించి గ్రామస్తులతో ముఖాముఖిగా మాట్లాడారు. గ్రామస్తులంతా కులమత విభేదాలు లేకుండా కలిసిమెలిసి స్నేహపూర్వకంగా ఉండాలని వారితో చెప్పారు. ఏదైన సమస్య ఎదురైనప్పుడు మూఢత్వంతో మొండిగా వ్యవహరించి వాదోపవాదాలకు దిగకుండా శాస్త్రీయ కోణంలో ఆలోచించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. సమస్య జఠిలమైతే పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించాలన్నారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎస్ఐకి విజ్ఞప్తి చేయగా వారు సానుకూలంగా స్పందించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని హామీ నిచ్చారు.



# విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఉపాధ్యాయుడికి అవార్డు

**ఝరాసంగం,నవంబర్21(జనం సాక్షి):** సంగారెడ్డి జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఈ నెల 18 ప్రారంభమై మూడు రోజుల పాటు నారాయణఖేడ్ లో కొనసాగి నేటితో ముగించడంతో ఉపాధ్యాయ విభాగంలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన ఝరాసంగం మండల పరిధిలోని క్రిష్ణాపూర్ పాఠశాల ఉపాధ్యా యుడు యం.సురేష్ కు జిల్లా స్థాయిలో అవార్డు అందుకున్నారు. అవార్డును నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, పట్టభద్రుల ఎం ఎల్ సి అంజిరెడ్డి, జ్ఞాపికను ప్రశంసా పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాహారతి,విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి ఉన్నారు.

# మత్స్యకారుల దినోత్సవం



**మక్తల్, నవంబర్ 21 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలోని ముదిరాజ్ భవనంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య భవన్ లో మత్స్యకారుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రపంచ మత్స్యకార దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కోళ్ల వెంకటేష్, ఉపాధ్యక్షుడు వాకిటి శ్యామ్ కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి సి.చంద్రశేఖర్, అంజయ్య ఆచారి, తిరుపతి నరసింహులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవ జండా ఆవిష్కరణ

**చిన్న శంకరంపేట నవంబర్ 21 (జనం సాక్షి)**
ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కెంద్రంలో భవన నిర్మాణ స్థలం లొ జిల్లా అధ్యక్షులు మానేగాళ్ల రామకృష్ణయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టి అక్షయ్ కుమార్, బండి గోపాలకృష్ణ,, బండ నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పేట స్వామి, అంతం గారివెంకటేశం, జిల్లా ప్రచార కార్యదర్శి కుర్తివాడ శేఖర్, కల్వర్తి కిష్టయ్య, తాటి స్వామి, నల్ల యాదగిరి, తాటి పోచయ్య, కోలా నవీన్, తస్త్రం దుర్గయ్య, గిరుకల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## కల్వర్టుపై నుంచి కిందపడి వ్యక్తి దుర్మరణం

**చారకొండ,నవంబర్ 21(జనంసాక్షి)**



కల్వర్టుపై కూర్చోని అదుపు తప్పి కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐపి.వీరబాబు తెలిపిన కథనం ప్రకారం నల్గొండ జిల్లా డిండి మండలం బొల్లనపల్లి గ్రామానికి చెందిన పేట వీరబాబు (60) 28 ఏళ్ల క్రితం బ్రతుకు చెరువు కోసం కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ లోని మన్నెగుడలో నివాసం ఉంటున్నాడు. ఈనెల 18న బొల్లనపల్లికి వెళ్లి వస్తానని భార్య మల్లమ్మకు చెప్పాడు. రెండు రోజుల పాటు బొల్లనపల్లిలోని ఇంటి వద్దనే ఉన్నాడు. గురువారం మండలంలోని సిరసనగండ్లలో తన అక్క ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్యలో శాంతిగుడెం గ్రామంలోని రోడ్డు పక్కన ఉన్న కల్వెట్ పై కూర్చోని అదుపు తప్పి కిందపడి మృతి చెందాడు. ఉదయం గమనించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ పి. వీరబాబు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, వివరాలు తెలుసుకుని అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.వీరబాబు తెలిపారు.

## విద్యా వాలంటీర్లను నియమిస్తాం : డీఈవో




**గట్టు,నవంబర్ 21 (జనం సాక్షి)**

గట్టు మండలం తుమ్మలచెరువు గ్రామంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం యుపిఎస్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని, ప్రభావవంతంగా ఉండేందుకై గట్టు మండలంలోని ఉపాధ్యాయులు వాడుతున్న బోధనోపకరణాల ను ప్రశంసించారు. అదేవిధంగా గట్టు మండలంలోని పాఠశాలలకు త్వరలోనే విద్యార్థుల సంఖ్యకు సరిపడా విద్యా వాలంటీర్లను నియమిస్తామని, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా మారి, విద్యార్థుల జీవితంలో వెలుగు నింపాలని ఎఫ్ఎల్ఎన్ మిడ్ లైన్ టెస్ట్‌లో విద్యార్థుల మెరుగైన ప్రగతికై ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని ఆదేశించారు. తదనంతరం యూపీఎస్ తుమ్మలచెరువు పాఠశాలకు భవిష్య భారత్ ఎన్జీవో ఆర్థిక సహాయంతో నిర్మిస్తున్న కిచెన్ షెడ్డుకు పునాదిరాయి వేశారు. కార్యక్రమంలో ఏసీజీఈ జోగులాంబ టి శ్రీనివాస్ సమన్వయ అధికారి అంపయ్య,ఎంఈఓ వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నల్లారెడ్డి,ఆలూరు పిఎస్ హెచ్ఎం రామన్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, మాకం బాలరాజు, నరసింహులు గౌడ్ మరియు స్కూల్ కాంప్లెక్స్ సమావేశంకు హాజరైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెరువులో గుర్తుతెలియని మహిళ మృతదేహం

### కల్వర్టు పై నుంచి కిందపడి వ్యక్తి దుర్మరణం
### వ్యక్తి పేరు పేట వీరస్వామి

**గద్వాల టౌన్ నవంబర్ 21 జనంసాక్షి**



గద్వాల మండలం కొండపల్లి గ్రామ శివారు చెరువులో శుక్రవారం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించింది.వ్యవసాయ పనుల నిమిత్తం కూలీలు చెరువు గట్టు పైనుండి వెళ్లేటప్పుడు నీటిలో తేలాడుతూ మృతదేహం కనిపించింది. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు చెరువు దగ్గరకు చేరుకున్నారు.వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని చెరువు నుంచి బయటకు తీయించారు. మృతి చెందిన మహిళ ఎవరు అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.

## కాంగ్రెస్ హాయంలోని రైతులకు మేలు

### సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి

**మల్దకల్ నవంబర్ 21 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే రైతులకు మేలు జరుగుతుందని మల్దకల్ సింగిల్ విండో చైర్మన్ ఎస్ తిమ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని సింగల్ విండో,వ్యవసాయ శాఖ అధికారులు కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి మాట్లాడుతూ వడ్లు కొనుగోలు కేంద్రంలో కనీస మద్దతు ధరతో పాటు బోనస్ వస్తుందని రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందించడం జరుగుతుందన్నారు. వరి రకంలో గ్రేడ్ ఏ రకానికి క్వింటా ల్కు 2389 రూపాయలు సాధారణ రకానికి క్వింటాలకు



2369 రూపాయలుగా మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. సన్న రకంవడ్లకు మద్దతు పాటు క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ అదనంగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. రైతుల తన ధాన్యాన్ని ధరలకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. రైతులు తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు ఏఈఓ పత్రం తీసుకొని రావాలన్నారు. వడ్లు ఆలస్యంగా రావడంతో కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ శ్రీనివాసులు, వ్యవసాయశాఖ అధికారి రాజశేఖర్,సిఈఓ ఓ కిరణ్, నాయకులు కొంకతి నరేందర్,మధు, గోవిందు, పరశురాముడు,తిమ్మరాజు, మల్దకల్, శేషాద్రి నాయుడు, ఏ ఈ ఓ రాహుల్ పైలెట్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ముస్లిం మైనార్టీలకు రూ.12 వేల కోట్లు కేటాయించాలి




- ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. జబ్బార్ డిమాండ్

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 21 (జనం సాక్షి) :** 2026-27 సంవత్సరం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ముస్లిం మైనార్టీలకు 12 వేల కోట్లు కేటాయించాలని ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. జబ్బార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం గద్వాలలో విలేకరు లతో ఎండి జబ్బార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలు 14 శాతం ఉన్నారని,ముస్లిం మైనార్టీలు రాజ కీయ, విద్య, సామాజిక, ఆర్థిక, వ్యవసాయ రంగాలలో వెను కబడి ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో చిట్ట చివరి స్థానాములో నిలిచి ఉన్నారని, ఈ ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరగడం లేదని, ప్రజలు ఇబ్బంది పడు తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారని, తెలంగాణ ప్రభుత్వము ముస్లిం మైనార్టీలకు అన్ని రంగాలలో లబ్ది పొందేలా ఆసరా కావాలని, రాబోయే రాష్ట్ర బడ్జెట్ 2026- 27వ సంవత్సరపు బడ్జెట్లో ముస్లిం మైనార్టీలకు 12,000/- కోట్ల రూపాయలు కేటాయించి అన్ని రంగాలలో ఆదుకోవాలని డిమాండు చేశారు. సంక్షేమ పథకాలలో ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ముస్లిం మైనార్టీలకు ఉన్న గ్రామాలలో స్మశాన వాటికలకు ప్రహరీ గోడలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.డబుల్ బెడ్ రూముల దరఖాస్తుదారులకు డ్రిప్‌లో వచ్చిన వారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. డబుల్ బెడ్రూం విషయంలో సమన్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ముస్లిం మైనార్టీలకు సంక్షేమ పథకాలలో న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికుర్ రహమాన్, ముహ మ్మద్ రహమతుల్లా,గట్టు మహబూబ్ బాషా, ముల్లలపల్లి షరీఫ్, అనంతపూర్ షబ్బీర్ పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు




**మల్దకల్ నవంబర్ 21 (జనంసాక్షి)**

జన విజ్ఞాన వేదిక జెవివి తెలంగాణ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబురాలు మల్దకల్ మండల స్థాయి పరీక్ష శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోమండల బాధ్యులు బుషిరాజు పర్యవేక్షణలో నిర్వహించారు. మండల విద్యాధికారి సురేష్, జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు బుషిరాజు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.మండలం నుండి 3 పాఠశాలల వి ద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ విఠలాపురం, ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ మల్దకల్, రెసిడెన్షియల్ విభాగంలో ఎంజెపి బిజ్వారం ఎంపికయ్యాయి, జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలల విద్యార్థుల కు మండల విద్యాధికారి సురేష్ ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు.మండల స్థాయిలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులు ఈ నెల 28 న జరిగే జిల్లాస్థాయి పరీక్ష లో పాల్గొనాలని తెలిపారు.

## కర్ణాటక ధాన్యాన్ని తిప్పి పంపిన అధికారులు




**కృష్ణ,/ మాగానూర్, నవంబర్ 21(జనం సాక్షి) :** కర్ణాటక నుంచి వచ్చిన వరిధాన్యాని రెవిన్యూ,పోలీసు అధికారులు మాగనూర్ మండలం పరిధిలో తిప్పి పంపారు. శుక్రవారం కర్ణాటక నుంచి 4 లారీల ధాన్యం కర్ణాటక నుంచి తెలంగాణకు వస్తుండగా సరిహద్దు చెక్ పోస్టు వద్ద అధికారులు అడ్డుకుని తిప్పి పంపించారు. అయితే ఆ ధాన్యానికి అనుమ తులు ఉన్నాయని కానీ తెలంగాణ రాష్ట్రంలో వరి కొనుగొలు కేంద్రాలు నడుస్తున్న కారణంగా తిప్పి పంపడం జరిగిందనీ అధికారులు తెలిపారు.

## చెరువు అలుగు ధ్వంసం చేసిన దుండగులు



**రాజాపూర్, (కౌకుంట్ల) నవంబర్ 21(జనంసాక్షి) :** దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల పరిధిలోని రేకులంపల్లి గ్రామ మత్స్య సహకార సంఘం సభ్యులు స్థానిక తహశీల్దార్ కు తమ చెరువు గుర్తు తెలియని వ్యక్తులు తూము ,అలుగు ధ్వంసం చేశారని శుక్రవారం రోజున పిర్యాదు చేశారు. కానీ చెరువు పైన ఉన్న ఒక రైతు తన పంటపొలం మునిగి పోతుందని ఉద్దేశపూర్వకంగా నే ధ్వంసం చేసినట్లు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు విచారణ చేపట్టి మత్స్య కారులకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.



# కాంగ్రెస్‌కి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు




**గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం**
**- నాయకులు కష్టపడి స్థానిక సంస్థల్లో పని చేయాలి**
**- ప్రజల వద్దకు పరిపాలన తెచ్చింది టిఆర్ఎస్ ప్రభుత్వం**
**- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ దుందుభి మోగించాలి**
**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**రేవల్లి, నవంబర్ 21 (జనంసాక్షి)**
రేవల్లి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామములో జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పరిపాలనను ప్రజల చెంతకు తెచ్చిన ఘనత కె.సి.ఆర్ ప్రభుత్వానిదే అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.కె.సి.ఆర్ ముందు చూపుతో ఉత్పత్తులు, జీవనోపాధి పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని సీఎం రేవంత్ రెడ్డికి ఓట్లు అడిగే నైతికత లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగిస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ఒక్కటంటే ఒక్కటి అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికత లేదని గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. కె.సి.ఆర్ తెలంగాణ సాధించిన తర్వాత ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర అభివృద్ధి సాధించారని రైతాంగానికి సాగునీళ్లు, ఉచిత కరెంట్, పెట్టుబడి సాయం చేస్తూ కోటి ఎకరాలకు సాగు నీరు అందించారని గుర్తు చేశారు. ఉత్పత్తులు పెరిగి జీవనోపాధి కలిగి రైతులు రాజులా బ్రతికారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా అందకు సాగునీళ్ళు, కరెంట్ అందక ఇప్పటివరకు రాష్ట్రంలో 700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశములో రైతు బంధు, రైతు రుణ మాఫీ, రైతు బీమా అందించిన గొప్ప నాయకుడు కే.సి. ఆర్ అని, 1000 గురుకులాలు స్థాపించి ఎస్.సి,ఎస్.టి,బి.సి,మైనార్టీలకు ఉన్నత విద్యావంతులను చేశారని, నేడు గురుకుల పాఠశాలలు దుర్భర పరిస్థితిలో ఉన్నాయని అన్నారు. పాలమూరు రంగారెడ్డిని పడావు పెట్టింది పార్టీ నే అని అన్నారు. 32వేల కోట్లు ఖర్చు పెట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కె.సి.ఆర్ 90శాతం పూర్తి చేశారని కేవలం 1000 కోట్లు ఖర్చు పెడితే ప్రాజెక్ట్ పూర్తి అయి 12లక్షల ఎకరాలకు నీళ్ల అందించవచ్చు. కానీ కాంగ్రెస్ పార్టీకి పాలమూరు పచ్చబడడం ఇష్టం లేక పడావు పెట్టారని నిరంజన్ రెడ్డి ఆరోపించారు.

**పరిపాలన సౌలభ్యం కోసం మండలాల ఏర్పాటు..**

ఉమ్మడి గోపాల్ పేట మండలములో పరిపాలన ప్రజల చెంతకు రావాలని రేవల్లి, ఏదుల మండలాలు ఏర్పాటు చేశానని అన్నారు. ఆంజనేయుని గుడిలేని గ్రామము లేనట్లుగానే మన అభివృద్ధి పథకం అందని గ్రామము కూడా లేదని పునరుద్ఘాటించారు. పంచాయతీ ఎన్నికల కోసం మహిళలకు చీరల పంపిణీ కాంగ్రెస్ కపట నాటకం ఆడుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండి బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా ఉండి స్థానిక సంస్థలలో గెలిపించాలని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు కష్టపడి పనిచేస్తే బి.ఆర్.ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశములో నాగం. తిరుపతి రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఉత్తమ్ రెడ్డి, మాజీ జడ్పీటిసి బోర్ల భీమన్న, మాజీ ఎం.పి.పి సేనాపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురేష్, మాజీ వైస్ ఎం.పి.పి మధుసూదన్ రెడ్డి, శివరామి రెడ్డి, ఖాజా, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాపులు, జగదీష్, ఆయా గ్రామాల కార్యకర్తలు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయానికి హద్దులు గుర్తించాలి



**మక్తల్, నవంబర్ 21 (జనంసాక్షి) :** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని బీసీ కాలనీలో వెలిసిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత ఆలయానికి సరిహద్దులు గుర్తించాలని గౌడ కులస్తులు, గ్రామస్తులు శుక్రవారం ఊట్కూరు మండల తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయానికి కేటాయించిన దేవాలయ భూమి అన్యాక్రాంతం తమవుతుందని తక్షణమే ఆలయానికి సంబంధించినటువంటి భూమిని గుర్తించి సరి హద్దులు వేసి ఆలయాన్ని పరిరక్షించాలని వారు కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో పూజారి ఆంజనేయులు గౌడ్, పూజారి నాగేష్ గౌడ్, పి.నారాయణ గౌడ్, పి నగేష్ గౌడ్, బాలకిషన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దోరోళ్ళ కృష్ణయ్య, పోలీస్ హన్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**గట్టు, నవంబర్ 21 (జనం సాక్షి) :** కేటి దొడ్డి మండలం నందిన్నె గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ శుక్రవారం రోజు గ్రామపంచాయతీ దగ్గర ఉదయం 9గంటలకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నందిన్నె యూత్, గ్రామ పెద్దల సహాయ సహకారం తో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంతోమంది అభాగ్యులకు జీవదాతలు కావాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తూ రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి గద్వాల్ బ్లడ్ బ్యాంకు వారిచే గుర్తింపు కార్డు ఇవ్వబడును అని తెలిపారు. తద్వారా అవసరమైనప్పుడు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వారిచే రక్తం ఉచితంగా పొందవచ్చు అని తెలియపరిచారు. రక్తదానంచేసిన నందిని గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మరియు యువ నాయకులు మహాదేవ్, శివుడు, డాక్టర్స్, ఆశ కార్యకర్తలు అందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు,వీరికి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**మాగనూర్ నవంబర్ 21 (జనంసాక్షి) :** మాగనూర్ మండలం వడ్వాట్ గ్రామానికి మంజూరు అయిన 12 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం హౌసింగ్ పి డి శంకర్ పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆంజనేయులు, పంచాయతీ సెక్రటరీ రవికుమార్ ,మాజీ సర్పంచ్ రవీందర్, నాయకులు రాఘవరెడ్డి,బుక్కరాములు,కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పెరటిలో గంజాయి సాగు గుర్తింపు : ఎస్సై



**అచ్చంపేట నవంబర్ 21 (జనం సాక్షి) :** మండల పరిధిలోని పల్కపల్లి గ్రామంలో మత్తుకు బానిసైన నాగులు మధు 18 గంజాయి మొక్కలను తన ఇంటి పెరట్లోనే గ్రీన్ కవర్ల మధ్య ఇతరులకు కనిపించకుండా సాగు చేస్తున్న సమాచారం వచ్చిన అచ్చంపేట పోలీసులు ఆకస్మిక తనిఖీ చేయటంతో అక్కడ 18 గంజాయి మొక్కలు సాగు చేయడం గమనించి పంచుల సమక్షంలో వాటిని స్వాధీనం చేసుకుని, నగనూలు మధును కూడా అదుపులోకి తీసుకోవడం జరిగింది. గంజాయి మొక్కల బరువు సుమారు 5 కేజీలు ఉంటుందని అచ్చంపేట ఎస్సై కే.సద్దాం హుస్సేన్ తెలిపారు. వీటి జోలికి వెళ్ళిన వారికి కఠినమైన శిక్ష పడుతుందని హెచ్చరించారు.



## లిక్కర్ పరిశ్రమలో కార్మికులకు విద్యుత్ షాక్

**రాజాపూర్, నవంబర్ 21 (జనంసాక్షి) :**
రాజాపూర్ మండల కేంద్రం శివారులోని కొడాయ్ ఇండస్ట్రీ లిక్కర్ పరిశ్రమలో పనిచేస్తున్న నలుగురు మహిళా కార్మికులు విధుల్లో ఉండగా విద్యుత్‌కు గురి కావడంతో పరిశ్రమ యాజమాన్యం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించి చినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం పరిశ్రమ యాజమాన్యంతో చర్చించడానికి వెళ్ళగా పొంతనలేని సమాధానం ఇంచార్జ్ ఇవ్వడంతో పలు అనుమానాలు వ్యక్తం చేసిన నాయకులు పరిశ్రమలో మొత్తం మహిళా కార్మికులు విధుల్లో ఉండగా ఎక్కడా కూడా మహిళా సూపర్వైజర్లు, కానీ మహిళా సెక్యూరిటీ కానీ కనిపించలేదని, మహిళా కార్మికులు కూడ కాంట్రాక్టుగా విధులు నిర్వహించడంతో వారు ప్రశ్నిస్తే తీసివేస్తారని ఎటువంటి సమస్యలు ఉన్న బయట చెప్పుకునే పరిస్థితి లేదని అంటున్నారు. కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## కృష్ణా నదిపై హై లెవెల్ బ్రిడ్జ్ మంజూరు - ప్రజల్లో ఆనందం

**గద్వాల టౌన్ నవంబర్ 21 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పరిధిలోని కొత్తపల్లి,రేకులపల్లి,గుంటుపల్లి గ్రామాల ప్రజలు కృష్ణా నదిపై ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న హై లెవెల్ బ్రిడ్జ్ మంజూ రు కావడంతో గద్వాల ప్రాంత వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామల ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నీ కలిసి శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జూరాల నదిపై నూతన హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయ్యే దిశగా అడుగులు వేయడం ద్వారా పల్లు ప్రాంతాల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయి అని విద్య,వైద్యం, వ్యవసాయం,వాణిజ్య కార్యకలాపా లకు భారీగా లాభం చేకూరనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఖోఖో క్రీడలో రెండో స్థానంలో ఉర్కొండ పేట విద్యార్థులు

**ఉర్కొండ నవంబర్ 21, (జనం సాక్షి)**
నాగర్ కర్నూల్ జిల్లాలో ఎస్‌జిఎఫ్ అండర్ 14 నిర్వహించిన ఖోఖో క్రీడలలో ఊరుకొండ మండలం ఊరుకొండ పేట జడ్పీ పిహెచ్ఎస్ విద్యార్థులు రెండొవ స్థానం దక్కించుకున్నారనీ వ్యాయామ ఉపాధ్యాయులు జగన్ తెలియజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు శివకుమార్, మల్లికార్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 200 మీటర్లు బైక్ను ఈడ్చుకెళ్లిన బొలెరో




**గద్వాల నడిగడ్డ,నవంబర్ 21 (జనం సాక్షి)**
గద్వాల జిల్లా ధరూర్ మండలం జాంపల్లి గ్రామ సమీపాన శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ భీమరాయుడు మృతిచెందిన విషయం తెలిసిందే. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాయచూర్ వైపు వెళ్తున్న యూనికాన్ బైక్ను బొలెరో వాహనం వేగంగా ఢీకొట్టిందనీ, అనంతరం బైక్ను 200 మీటర్ల దూరం వరకు బొలెరో ఈడ్చుకెళ్లిందనీ, ప్రమాదానికి కారణమైన బొలెరో డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్

**వనపర్తి బ్యూరో నవంబర్ 21 జనంసాక్షి**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ గోపాల్పేట మండల పరిధిలోని తాడిపర్తి, పొలికపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు రైతుల ధాన్యం రిజిస్ట్రే షన్లకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణను పరిశీ లించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తెచ్చినట్లుగా రిజిస్టర్లలో నమోదు చేయాలని,తేమ శాతాన్ని కూడా ప్రతిరోజు చెక్ చేసి రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లా డుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు.



పెండింగ్లో ఉన్న ట్యాబ్ ఎంట్రీ లను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వరి కొను గోలు కేంద్రాల నిర్వహ కులు రైతులు తెచ్చిన ధాన్యంలో తాలు ఉంటే, క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కేటాయి ంచిన రైస్ మిల్లుకు తరలించాలని సూచించారు. ఆలస్యం లేకుండా ధాన్యాన్ని తరలించాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్కు ఆదేశించారు.రైస్ మిల్లు కు తరలించిన అనంతరం అక్కడ వేగంగా అన్లోడ్ చేసి ట్రక్ షీట్లు తెప్పించుకొని రైతులకు వేగంగా నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

# భవిష్యత్తు తరానికి ఆషాకిరణాలు విద్యార్థులు

### - డిఆర్‌డిఏ ఇజిఎంఎం ట్రైనర్ మహేశ్

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 21 (జనం సాక్షి)**
భవిష్యత్తు తరానికి ఆషాకిరణాలు విద్యార్థులనీ, ఎలాంటి లక్ష్యాన్ని అయినా ధైర్యంగా కృషితో సాధించవచ్చునని డిఆర్‌డిఏ ఇజిఎంఎం ట్రైనర్ మహేశ్ విద్యార్థులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శు క్రవారం గద్వాల లోని గవర్నమెంట్ ప్రాక్టీసింగ్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు సమయపాలన ప్రేరణ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రేపటి విజయం మీ చేతిలోనే ఉందని, మీ జీవితం ఒక పుస్తకం లాంటిది ఆ పుస్తకాన్ని ఎలా రాయాలో మీరే నిర్ణయించుకోవా లని విద్యార్థుల్లో ప్రోత్సాహాన్ని నింపారు. వైఫల్యం అనేది జీవితంలో గమ్యం కాదనీ,అదే విజయానికి తొలిమెట్టుగా భావించి, వైఫల్యాలను అధిగమిస్తూ లక్ష్యం వైపు సాగాలని అన్నారు. సమయం ఎంతో విలువైనదని, క్రమశిక్షణ తో కూడిన



జీవనశైలి కోసం సరియైన ఆహారం,నిద్ర, వ్యాయామం, ధ్యానం అనుసరించాలని, మొబైల్ ఫోన్స్,టీవీ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచిం చారు. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను ఉదాహ రణగా చెబుతూ విద్యార్థు ల్లో ఉత్తేజాన్ని కలిగిం చారు. పాఠశాల హెచ్ఎం వెంకట నరసయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పురుగుల అన్నం మేము తినలేం

### మధ్యాహ్న భోజనంలో పురుగులు - అన్నంబాక్సులతో విద్యార్థులు నిరసన



**మల్దకల్ నవంబర్ 21(జనంసాక్షి) :**
మధ్యాహ్న భోజనంలో పురుగులు ఉన్నాయని ఈ భోజనం మాకు వద్దు అంటూ విద్యార్థులు నిరసన చేపట్టారు.మండల పరిధిలోని బిజ్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. నిత్యం తినే అన్నంలో పురుగులు వస్తున్నాయని,మధ్యాహ్నం భోజనం తినలేమని విద్యార్థులు శు క్రవారం అన్నంబాక్స్ లతోనిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భ ంగా విద్యార్థులు మాట్లాడుతూ పురుగులు పట్టి, ముక్కిపోయిన బియ్యంతో మధ్యాహ్నం భోజనం పెడుతున్నారని, అందులో



పురుగులు, రాళ్లు వస్తున్నా యని, వంట ఏజెన్సీకి, ఉపాధ్యా యులుకు చెప్పిన పట్టించుకో వడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం రోజురోజుకు అధ్వానంగా మారు తుంది. మెనూ పాటించకపోవడంతో పాటు ఉడికి ఉడకని భోజనం వడ్డిస్తున్నారు. కొంతమంది విద్యార్థులు తినలేక పారేస్తున్నారు. మరి కొంతమంది విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనం భోజనం తింటున్నారు. ఈ విషయాన్ని సంబంధిత జిహెచ్ఎం మహేష్ మాట్లాడుతూ బియ్యంలో పురుగులు వస్తున్నాయని వాస్తవమేనని, విద్యార్థులుఇంటి దగ్గర నుండి బాక్సుల్లో అన్నం తెచ్చుకొని తిన్నారని ఆయన అ న్నారు. పాత బియ్యంలో పురుగులు ఉన్నాయని కొత్త బియ్యం వాటితో మధ్యాహ్న భోజనం వండివిద్యార్థులకు అందిస్తామన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలు





**రాజాపూర్, నవంబర్ 21 (జనంసాక్షి) :** రంగారెడ్డిగూడ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ వేడుకల్లో గ్రామంలోని పలు సంఘాల నాయకులు పాల్గొని మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డిగూడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్య కారులకు ఆదారమైన చెరువుల పునరుద్దరణకు పాటు పడాలని,చెరువులు ని ండడానికి మూలాదారమైనా పాటు కాలువలను పునరుద్దరణ చేయాలని మత్స్య కారులు కోరుతున్నారని శివప్రసాద్ అన్నారు. చెరువు చూట్టూ ఉన్న భూయజ మానులు తమ పంట మునిగి పోతున్నదని తూములను తెరువడం, అలుగులు పలగొట్టడం వంటి సంఘటనలతో ముదిరాజ్ లైన మత్స్య కారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఇలాంటి సంఘ టనల దృష్ట్యా ప్రభుత్వం మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు అండగా నిలవాలని మత్స్య మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల తరపున శివప్రసాద్ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ప్రవీణ్ రెడ్డి, రాములు గౌడ్, మల్లేష్ యాదవ్, సత్యం, లక్ష్మీ నారాయణ గౌడ్, మత్స్య కారసంఘం సభ్యులు శివ కుమార్, వెంకట్, సంజీవ్, పవన్, సతీష్, రవి,కృష్ణయ్య, కిరణ్,సతీష్ పాల్గొన్నారు.

**ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు**

**మాగనూర్ నవంబర్ 21 (జనం సాక్షి)**

మండల కేంద్రంలో శుక్రవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో వేద వ్యాసునికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కేకు కట్ చేసుకుని ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక భూమిక పోషిస్తున్న మత్స్యకారుల జీవన పరిస్థితులు అద్వానంగా ఉన్నాయని అన్నారు. ఉపా ధ్యక్షులు దండు అనంద్, కార్యదర్శి గడ్డం నరేష్ ,సొసైటీ డైరెక్టర్లు వర్కూర్ ఆంజ నేయులు ,దండు బసవరాజ్ ,మాజీ అధ్యక్షులు కే కృష్ణయ్య ,భరత్ కుమార్, కడిచూర్ తిమ్మయ్య పుంజనూరు మహాదేవ్ కోల్పూర్ నరసింహ పుంజనూరు బాలరాజ్ సిద్దు ఉజ్జల్లి కృష్ణయ్య వాకిటి బాలరాజ్ పుంజనూర్ నర్సింలు ముక్కిడి సాయిబన్న మేకలి రాజు ఓబులాపూర్ తిమ్మయ్య వెంకటయ్య పాల్గొన్నారు.

**ప్రపంచ మత్స్య కార దినోత్సవం**

**నారాయణపేట నవంబర్ 21(జనం సాక్షి)**

జిల్లా కేంద్రంలో జిల్లా మాత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్ ,తెలంగాణ ముదిరాజ్ మహాసభ నారాయణపేట జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సరఫ నాగరాజు ముదిరాజ్ సంఘం జెండా ఆవిష్కరణ చేశారు. తదనంతరం ప్రపంచ మాత్స్య కార దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేసి మాత్స్య కారులు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనంగిరి హనుమంతు పట్టణ ముదిరాజ్ యువజన నాయకులు ఏ రాము డాక్టర్ కాకర్ల భీమయ్య , జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్లు శ్రీనివాస్ శివరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం**

**రేవల్లి, నవంబర్ 21 (జనంసాక్షి) :** గోపాల్ పేట మండల కేంద్రంలో మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్య కారుల సంఘం అధ్యక్షులు బొలెద్దుల బాలరాజు మత్స్య కార భవనంలో జెండా ఎగర వేశారు. సంఘం ఉపా ధ్యక్షులు ఎస్ రాములు, కార్యదర్శి కోర ముని చంద్రయ్య, డైరెక్టర్లు వి. సత్యనారాయణ, పోతురాజు రాములు, గంగా రం వెంకటయ్య, సభ్యులు డీలర్ వెంకట య్య, భోగిని మన్యం, ఎస్. వాసు, కేతపల్లి మాసన్న, కేతపల్లి స్వామి, బి. బాలరాజు, ఎస్. రాములు, బి. సాయి లు, వి. బాలస్వామి, బాల వెంకటయ్య, శీను, సాయి బాబు, స్వామి, రామయ్య, స్వామి, గోపి సభ్యులు పాల్గొన్నారు.

**ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం**

**గద్వాల టౌన్ నవంబర్ 21 జనంసాక్షి**

మత్స్య సంపద పెంపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ముదిరాజ్ సంఘం గద్వాల జిల్లా అధ్యక్షులు కబీర్ దాస్ నరసింహులు అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గద్వాల నది అగ్రహారంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను బీసీ–డీ నుంచి బీసీ–ఏ వర్గీకరణకు మార్చాలని డిమాండ్ చేశారు. మత్స్య కార్మికులకు రాయి తీపై వలలు,తెప్పలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.







**వెల్దండ నవంబర్ 21 (జనంసాక్షి) :**

వెల్దండ మండల కేంద్రంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వెల్దండ గ్రామ ముదిరాజ్ సంఘం కార్యాలయంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలను జరిపి, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా మత్స్యకారుల సంఘం డైరెక్టర్ కాసారపు వెంకటయ్య మాట్లాడుతూ.. ముదిరాజ్లను బిసి–డి నుంచి బీసీ –ఏ లోకి మార్చాలని, సుప్రీంకోర్టు ఆదేశాను సారం తెలంగాణ బీసీ కమిషన్ తగిన ఆదేశాలను జారీచేసి ముదిరాజులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా మత్స్యకారుల డైరెక్టర్ కాసారపు వెంకట య్య, జిల్లా నాయకులు భయ్య మల్లయ్య, పిల్లి దేవేందర్, పిల్లి శ్రీను,ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షుడు బొక్కల శ్రీనివాస్, నాయకులు గంగరాతి శ్రీశైలం, మారేపల్లి శ్రీనివాస్, సద మోని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.







## కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు నవంబర్ 21 (జనంసాక్షి)**

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం లభిస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండల పరిధిలోని భానూరు గ్రామంలో ఆర్కే స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అండర్ 14, అండర్ 17 కబడ్డీ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. వివిధ క్రీడా పోటీల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వేదికగా నిలుస్తూ క్రీడాకారులకు అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ విజయ్ కృష్ణ, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, కార్యక్రమ నిర్వాహకులు రామకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి

**- దుబ్బుడు రవీందర్ రెడ్డి, ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు**

**నంగునూరు నవంబర్ 21(జనం సాక్షి)**

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో తమ చుట్టుపక్కల జరిగే సంఘటనలను విశ్లేషించుకోవాలని నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు దుబ్బుడు రవీందర్ రెడ్డి సూచించారు. నంగునూరు ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి విజ్ఞాన ప్రతిభా పరీక్ష శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రశ్న పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ప్రతిభా పరీక్షలు విద్యార్థుల్లో మూఢ నమ్మకాలను తొలగిస్తాయని చెప్పారు. విద్యార్థులు తమ చుట్టూ జరిగే సంఘటనలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించి ఎందుకు, ఎలా జరుగుతున్నాయో అన్వేషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిరాల సాయినాథ శర్మ, రాములు, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. సిద్దం.ఉజ్వల్ రెడ్డి**

**జహీరాబాద్ టౌన్ సెప్టెంబర్ 21 :** పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి నివాసంలో శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన 13 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. సిద్దం.ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరం అని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేద వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు.ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ,సెట్విన్ ఛైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి చెక్కులు పొందిన లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్,టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య,డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని,మాజీ వైస్ యం.పి.పి.రాములు,సిడిసి డైరెక్టర్లు మల్లారెడ్డి,బాణోత్ చందర్,మాజీసొసైటి మల్లికార్జున్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధనసిరి శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,రంగా అరుణ్ కుమార్,జహీర్ అరబ్బీ,మాజీ యం.పి.టి.సిలు%ఒ%మాజీ సర్పంచ్ లు ఖాసింపూర్ రాజు,జగన్మోహన్, తూంకుట రాజు,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ.నాగిరెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ నథానెయల్,జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ పాల్గొన్నారు.



# విద్యార్థుల చెకుముకి పోటీలు

**చిన్నశంకరంపేట నవంబర్ 21(జనం సాక్షి)**

ప్రతిభను వెలికి తీసే%శీ%దుకే చెక్ ముకి పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ పుష్ప వేణి అన్నారు. శుక్రవారం మోడల్ స్కూల్లో చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఇంగ్లీష్ మీడియంలో మోడల్ స్కూల్ ప్రథమ స్థానంలో, జడ్పీహెచ్ఎస్ మదూర్, ద్వితీయ స్థానంలో, తెలుగు మీడియంలో ప్రథమ స్థానం, జడ్పీహెచ్ఎస్ శంకరంపేట్, ద్వితీయ స్థానంలో కేజీబీవీ శంకరంపేట



విద్యార్థులు వచ్చారని విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో మండల ఎంఈఓ పుష్పవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చలిలో ప్రయాణం ప్రమాదకరం

**- కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి**

**కొండాపూర్ , నవంబర్ 21 : (జనం సాక్షి )**



ఉదయం పొగ మంచుల్లో ప్రయాణం ప్రమాదకరమని కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సోమేశ్వరి మాట్లాడుతూ శీతాకాలంలో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరి, పొగమంచు దట్టంగా కమ్ముకొని రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితులు ఏర్పడుతాయని, ఈ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. వాహనాల నుంచి వెలువడే పొగ కారణంగా మంచు మరింత దట్టంగా మారి, ఉదయం 8.00 గంటల వరకూ రోడ్లు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ఈ సమయాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు వరి ధాన్యం కుప్పలను రోడ్లపై ఆరబెట్టకూడదని ఎస్సీ హెచ్చరించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం ప్రమాదాలకు దారితీస్తుందని, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని, దీనివల్ల ప్రమాదాలు జరిగితే సంబంధిత రైతులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కొండాపూర్ సిఐ సుమన్ కుమార్ కావున రైతులు ధాన్యం కుప్పలను రహదారులపై పోవకుండా, కల్లాలను లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి సూచి సూచించారు.



## ఆలయ నిర్మాణానికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ విరాళం

**సదాశివపేట నవంబర్21 (జనం సాక్షి)**

సదాశివపేట పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీ శ్రీ వీరాంజనేయ స్వామి మందిరం పునర్ నిర్మాణానికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు రూ 1,11,111 విరాళంగా ఆలయ కమిటీ సభ్యుల కు అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ హనుమాన్ మందిర్ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వీరాంజనేయ స్వామి ఆశీస్సులు, చిరు పై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, ఈశ్వర మార్కండేయ మందిరం చైర్మన్ వెంకన్న బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజుగం దత్తు, కోడూరి శరత్, బిట్ల ప్రేమ్ కుమార్, ముగిటి భరత్, ఆలయ కమిటీ సభ్యులు శివకోటి, పవన్ బజాజ్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంట్లో అగ్నిప్రమాదం

**-సామాగ్రి మొత్తం అగ్గిపాలు**

**మొగుడంపల్లి, నవంబర్ 21( జనం సాక్షి) :** మొగుడంపల్లి మండలంలోని ధన సిరి గ్రామంలో ఇంట్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో గ్రామానికి చెందిన కామెడ్డి అనే రైతు చెందిన ఇంట్లో ప్రమాద వశాత్తు మంటలు చెల్లరేగి పూర్తిగా సామాగ్రితో పాటు ఇల్లు కాలిపోయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు. ఈ అగ్నిప్రమాదంలో 500 నోట్ల కట్టలు కూడా కాలిపోయాయి. నోట్లకట్టల్లో పాటు,ఇంట్లో వున్న 100 ప్యాకెట్ల సోయలు ,పప్పుధాన్యాలు, కుసుమ ప్యాకెట్లు, బట్టలు,భూమికి సంబదిం చిన పాసుబుక్కు,బంగారం అన్ని అగ్నికి ఆహుతి అయ్యాయి. కట్టుబట్టలుతప్ప ఇంట్లో వున్న ప్రతి ఒక్కటి కాలి పోయినట్టు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో దాదాపుగా 50లక్షల నష్టం జరిగినట్లు స్థానికులు తెలిపారు.



## రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

**హత్నూర, నవంబర్ 21 (జనం సాక్షి) :**



రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్ తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ సబ్ మిషన్ పథకం ద్వారా రైతులకు రాయితీపై పనిముట్లు అందజేయడం జరుగుతుందన్నారు. యంత్ర పరికరాల కొనుగోలుపై 40నుండి 50 శాతం వరకు రాయితీ లభిస్తుందన్నారు. 5ఎకరాల లోపు ఉన్న ఎస్సీ,ఎస్టీ,మహిళా,చిన్నకారు, సన్నకారు రైతులకు 50శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాటరీ చేతి పంపులు,విద్యుత్ స్ప్రేయర్స్,రోటా వేటర్, బ్రష్ కట్టర్,కల్టివేటర్,ఎంబీ ప్లౌ,కేజ్ వీల్స్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు.రైతులు వారి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ లతో దరఖాస్తు ఫారం జతచేసి వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# రోడ్డు భద్రత చర్యలు పగడ్బందిగా చేపట్టాలి



- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)**

జిల్లాలో వివిధ రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రతి వాహనదారునీ ప్రాణాలు ముఖ్యమని పగడ్బందిగా రోడ్ భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్ధాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎచ్ కె ఆర్ పరిధిలోని రాజీవ్ రహదారి వెంబడి పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు కలిసి పర్యవేక్షణలో 32 జంక్షన్ లను గుర్తించిన ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత చర్యలు నెల లోపు పూర్తి చెయ్యాలని ఎచ్ కె ఆర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో మత్తు పదార్ధాల అక్రమ రవాణా అరికట్టడానికి అందరూ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రెగ్యులర్గా ధాబాలు, వివిధ పరిశ్రమలు, ఇటుక భట్టీలు పలు ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన లేబర్ మత్తు పదార్ధాలు వాడకుండా మరియు అక్రమ రవాణా చేయకుండా తరచూ పర్యవక్షణ చేయాలని పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులకు తెలిపారు. డ్రగ్స్ విక్రయాలు జరగకుండా మెడికల్ షాప్స్ లను తనికి చెయ్యాలని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసిపీ అడ్మిన్ కుశాల్కర్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, సదానందం, నర్సింలు, ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస మూర్తి, ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ, ఆర్ అండ్ బి, డిఎఫ్ఓ శ్రీనివాస్, డిఎం అండ్ హెచ్ ఓ ధనరాజ్, డీఏవో స్వరూప రాణి, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, డి డబ్ల్యు ఓ శారద, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వినయ సుస్మిత, ట్రాఫిక్ సిఐ, నేషనల్ హైవే-హెచ్ కె ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో వివిధ రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రతి వాహనదారునీ ప్రాణాలు ముఖ్యమని పగడ్బందిగా రోడ్ భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్ధాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎచ్ కె ఆర్ పరిధిలోని రాజీవ్ రహదారి వెంబడి పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు కలిసి పర్యవేక్షణలో 32 జంక్షన్ లను గుర్తించిన ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత చర్యలు నెల లోపు పూర్తి చెయ్యాలని ఎచ్ కె ఆర్ అధికారులను ఆదేశించారు. అడిషనల్ డీసిపీ అడ్మిన్ కుశాల్కర్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, సదానందం, నర్సింలు, ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస మూర్తి, ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ, ఆర్ అండ్ బి, డిఎఫ్ఓ శ్రీనివాస్, డిఎం అండ్ హెచ్ ఓ ధనరాజ్, డీఏవో స్వరూప రాణి, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, డి డబ్ల్యు ఓ శారద, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వినయ సుస్మిత, ట్రాఫిక్ సిఐ, నేషనల్ హైవే-హెచ్ కె ఆర్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్ బేమల్ కాంగ్రెస్ నేత శివరాజ్ పాటిల్ కన్నుమూత



**న్యాల్ కల్, నవంబర్ 21, (జనం సాక్షి) :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివరాజ్ పార్టీ అనారోగ్యంతో మృతి చెందారు. న్యాల్ కల్ మండలం, కల్ బేమల్ గ్రామానికి చెందిన శివరాజ్ పాటిల్ (73) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. గతంలో శివరాజ్ పాటిల్ 5 సంవత్సరాలుగా సర్పంచ్ గా, పాటిల్ సతీమణి మరో ఐదు సంవత్సరాలుగా గ్రామ సర్పంచ్ గా కొనసాగారు. ప్రస్తుతం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా పార్టీ సేవలు అందిస్తూ.. మృతి చెందారు. ఈ నెల 22, శనివారం మధ్యాహ్నం స్వగ్రామంలో అంత్యక్రియలు జరగనున్నట్లు సభ్యులు తెలిపారు.

# అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా రైతుకు ట్రాక్టర్ పంపిణీ

**మొగుడంపల్లి, నవంబర్ 21 (జనం సాక్షి ):**

కేంద్ర ప్రభుత్వ అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఏఐఎఫ్) మొగుడంపల్లి యూనియన్ బ్యాంకులో రైతులకు కొత్త సేవల పథకం కింద ఒక స్థానిక రైతు ట్రాక్టర్‌ను అందుకున్నాడు. ఈ సందర్భంగా మొగుడంపల్లి లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రాంగణంలో చిన్న కార్యక్రమం జరిగింది. బ్యాంకు అధికారులు రైతుకు ట్రాక్టర్‌కు సంబంధించిన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బందితో పాటు గ్రామస్తులు కూడా పాల్గొన్నారు. (ఏఐఎఫ్) పథకం ద్వారా రైతులకు వ్యవసాయ యంత్రీకరణను ప్రోత్సహించడం, ఫార్మింగ్ సామగ్రిని సులభమైన రుణాలపై అందించడం లక్ష్యంగా ఉందని బ్యాంక్ మేనేజర్ తెలిపారు. వ్యవసాయ పనుల వేగవంతత, ఖర్చుల తగ్గింపు, దిగుబడుల పెరుగుదలకు ఈ పథకం దోహదం చేస్తుందని వారు పేర్కొన్నారు. కొత్తగా పొందిన ట్రాక్టర్‌తో వ్యవసాయంలో మరింత అభివృద్ధి సాధించాలనే ఆశాభావం రైతు వ్యక్తం చేశాడు.





# సూరారంలో కాంప్లెక్స్ మీటింగ్

**చిన్నశంకరంపేట నవంబర్ 21(జనం సాక్షి)**

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూరారం నందు మండల స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మెదక్ సి ఎఫ్ ఎస్ టీం మెంబర్స్ సిరి, సాయికృష్ణ విచ్చేసి ఎఫ్ ఎల్ ఎన్ బేస్ లైన్ టెస్ట్, మిడ్ లైన్ టెస్ట్, టి ఎస్ జి గ్రూప్ విద్యార్థులకు వంటి పలు అంశాలపైన రిసోర్స్ పర్సన్ లు రాజు, మహేష్,బాలరాజ్, నరేష్, సతీష్, రమేష్ మహేందర్ మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాధ్యాయులు పాల్గొని స్కూల్ కాంప్లెక్స్ సమావేశంను విజయవంతం చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, పుష్పవేణి ఆధ్వర్యంలో జరిగింది.



# గీతన్నల రణభేరి బహిరంగ సభ ను జయప్రదం చేయండి

**కల్లు గీత కార్మిక సంఘం(కేజీకేఎస్)సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్**

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 21**

కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా నవంబర్ 28వ తేదీన సూర్యాపేటలో జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలివస్తున్నారని, ఆ మహాసభ కు సిద్దిపేట జిల్లా లోని కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కేజీకేఎస్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు చేర్యాల మండలం అర్జునపట్ల,నాగపురి, పెద్దరాజు పేట, పోతిరెడ్డి పల్లి,కడవేరుగు తదితర గ్రామాలలో కార్మికులతో కలిసి మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# చేర్యాలలో ఘనంగా ముగిసిన కార్తీక దీపోత్సవం



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 21 :** గత నెల రోజులు గా స్నానం దానం దీపం జపం లతో శివకేశవులకు అత్యంత ప్రీతికరమైనకార్తీకమాసం గురువారం వరకు దీపోత్సవం కార్తీక పురాణ ప్రవచనాలు ధాత్రీ కళ్యాణం మారేడు కింద మహాదేవుని అభిషేకార్చన ఆకాశదీప ఆవిష్కరణ జ్వాలాతోరణం తిరునా మాలు శంఖు చక్రాల దీపాలు మొదలైన వివిధ వైదిక పూజా కార్యక్రమాలను అర్చకులు శేషాచర్యులు రాజు స్వామీలు నిర్వహించగా సరోజని హరిన పద్మ కళావతి లక్ష్మి వనిత అయిలమ్మ భవాని పుష్ప సరిత ఆండాళ్ లతో పాటు సుమారు 250 మంది పాల్గొని కార్తీక ఫల శ్రుతి పూజలో పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

- బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు - తగుళ్ల కొండల్ యాదవ్

**వెల్దండ నవంబర్ 21 (జనంసాక్షి) :**

వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన మంగళపల్లి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు తగుళ్ల కొండలు యాదవ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి కుటుంబ సభ్యులకు టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తగుళ్ల కొండల్ యాదవ్ 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తానేష్ యాదవ్ వెంకటయ్య శ్రీనివాసులు సాయి యాదవ్ మహేష్ యాదవ్ శేఖర్ అర్జున్ శివ తదితరులు పాల్గొన్నారు.





# 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**అచ్చంపేట నవంబర్ 21 (జనం సాక్షి)**
అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అచ్చంపేట టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరిగే 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలంటూ అచ్చంపేట పట్టణంలో కర పత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ నిర్మల జిల్లా నాయకురాలు సైదమ్మ మాట్లాడారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల పైన హింస అత్యా చారాలు ఆత్మహత్యలు విపరీతంగా పెరగడం జరిగిందని అన్నారు. జమ్మూ కాశ్మీర్లోని కతువా గ్రామంలో అసిఫాపై 8 మంది అత్యా చారం చేయడం జరిగిందని అన్నారు గుజ రాత్ రాష్ట్రంలో 2002 లో బిల్ కిస్ బానోను 11 మంది సామూహికంగా అత్యా చారం చేసిన వాళ్లందరినీ జైలుకు పంపిస్తే వాళ్లు చాలా ఉత్తములు అంటూ అక్కడున్న బిజెపి ప్రభుత్వం వాళ్లను విడుదల చేయడం సిగ్గు చేటయిన విషయమని ఎద్దేవా చేశారు వీటితో పాటు దేశంలో అనేకచోట్ల దాడులు దౌర్జ న్యాలు జరుగుతున్నాయి మహిళలను రక్షించ డానికి ఎన్ని చట్టాలు వచ్చినా మహిళల రక్షణ కోసం పనిచేయడం లేదని అన్నారు. జనవరిలో హైదరాబాదు లో జరిగే 14వ జాతీ య మహాసభలను జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. మహిళలు సక్కమ్మ లక్ష్మమ్మ నారమ్మ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి రిమాండ్

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 21 (జనం సాక్షి)**
గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికపై నారాయణ పేట జిల్లా ధన్వాడ మండలం గోటూర్ గ్రామానికి చెందిన మహేష్ లైంగిక దాడికి పాల్పడటంతో పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

# సైన్సుఫేర్‌లో ప్రథమ స్థానంలో ఆకునూరు విద్యార్థులు

**అభినందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం**

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 21 :**
సిద్దిపేట జిల్లా స్థాయిలో ఇటీవల జరిగిన సైన్సు ఫేర్ లో చేర్యాల మండలం ఆకునూరు జడ్పీ హెచ్ఎస్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు ప్రవీణ్, సాయి,చరణ్ లు సోలార్ తో నడిచే ఇస్త్రీ పెట్టెను గైడ్ టీచర్ రవీందర్ మార్గదర్శకంలో ప్రదర్శించారు. వారి నైపుణ్యాన్ని ఉపయోగించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలకు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు,ఎమ్మెల్సీ అంజి రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందజేశారు. విద్యార్థులు, గైడ్ టీచర్ రవీందర్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనిగరం వీరస్వామి, చైర్మన్ సైదా బేగం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.




# విద్యార్థులకు మండల స్థాయి చెకుముఖీ టాలెంట్ టెస్ట్

**శివ్వంపేట నవంబర్ 21 జనంసాక్షి:** తెలంగాణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి లో చెకుముఖీ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలలో తెలుగు మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ రత్నాపూర్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించగా, జడ్పీహెచ్ఎస్ చండి విద్యార్థులు బీ. శ్రీనివాస్, టీ. శ్రీవాణి ద్వితీయ స్థానం సాధించారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ చిన్నగొట్టిముక్ల ప్రథమ స్థానం సాధించగా, జడ్పీహెచ్ఎస్ గోమారం విద్యార్థులు దీపక్ జ్యోత్స్న హారిక లు ద్వితీయ స్థానం సాధించారు.. ఈ సందర్భంగా ఎంఈవో బుచ్చ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగిన ఉన్న నైపుణ్య అంశాలను బయటకు తీసుకురావడానికి ఈ చెకుముకి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం ఎంఈఓ బుచ్చానాయక్ విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి గెలుపొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ గోమారం సైన్స్ ఉపాధ్యాయులు బొజ్జ చంద్రశేఖర్ ఇన్చార్జి గా వ్యవహరించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# అయ్యప్ప మహా పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 21 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా కంది మండలం ఇంద్రకరణ్ గ్రామంలో కన్య స్వాములు బుర్ర ప్రవీణ్, పుర్ర నవీన్ స్వాముల ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక అతిథిగా పాల్గొని. ఉదయం ప్రారంభమైన పూజా కార్యక్రమాలు వేదఘోషాలతో, సంప్రదాయ మంత్రోచ్చారణల మధ్య ఘనంగా సాగాయి. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లా డుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్దాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ని నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, చింత సాయినాథ్, ఆర్ వెంకటేశ్వర్లు, ప్రభాకర్, నర్సన్న, పుర్ర నారా యణ యాదవ్, పుర్ర మహిపాల్ యాదవ్, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు ఘన స్వాగతం

**46 రోజుల పాటు శబరిమల పాదయాత్ర**

**సంగారెడ్డి చేరుకున్న 29 మంది స్వాములు**

**బాజా భజంత్రీలతో స్వాగతం పలికిన స్థానికులు**

**సంగారెడ్డి,నవంబర్ 21( జనం సాక్షి జనం సాక్షి)**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి నుండి శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం వరకు గురు స్వామి రాము సాహితీ ఆధ్వర్యంలో 46 రోజులు పాదయాత్ర చేసి అయ్యప్ప స్వామిని దర్శించుకుని తిరిగి సంగారెడ్డి చేరుకున్న 29 మంది అయ్యప్ప స్వాములకు స్థానికులు బాజా భజంత్రీలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాహితి రామ గురుస్వామి మాట్లాడుతూ 18వ సారి అయ్యప్ప మాల ధరించి మూడవసారి పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. అయ్యప్ప స్వామి కృపతో 29 మంది స్వాములు ఎలాంటి ఇబ్బంది లేకుండా పాదయాత్ర విజయవంతంగా ముగిసింది అన్నారు. సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి హనుమాన్ మందిర్ నుండి పాత బస్టాండ్ హనుమాన్ మందిరం వరకు భక్తి ఊరేగింపుగా వచ్చిన సందర్భంగా పట్టణం అంతా భక్తి శోభతో కదిలింది. డోలు, హారతులతో స్వాములను భక్తులు స్వాగతం పలికారు. అయ్యప్ప స్వామి దయ, కృప వల్లనే ఈ పాదయాత్ర విజయవంతమైందని. ప్రతి అడుగుకూ అయ్యప్ప ఆశీర్వాదం తోడైందని గురుస్వామి సాహితి రామ తెలిపారు.స్వాములు పట్టణానికి చేరుకోవడంతో వారి బంధువులు, మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై స్వాముల ఆశీస్సులు తీసుకుని ఆనందం వ్యక్తం చేశారు.



# డిప్యూటీ కలెక్టర్‌కు కస్తూర్బా బాలికల వినతి



**న్యాల్ కల్, నవంబర్ 21, (జనం సాక్షి) :**
కస్తూర్బా గాంధీ గురుకులంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని కోరుతూ.. న్యాల్ కల్ లోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలకు చెందిన పలువురు బాలికలు ట్రైనీ, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిభా శేఖర్ కు విన్నవించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక తహసిల్దార్ ప్రభుతో కలిసి గురుకులాన్ని పరిశీలించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ట్రైనీ, అదనపు కలెక్టర్.. గత రెండు రోజులుగా.. మండలంలోని వివిధ గ్రామాల్లో మూడు వారాల పాటు పలు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, అధికారుల పనితీరు, ఇప్పుడు రికార్డుల పరిశీలన, తదితర అంశాలపై నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. అందులో భాగంగా శుక్రవారం గురుకులాన్ని తనిఖీ చేశారు. గురుకులంలో బాలికలకు అందుతున్న విద్యాభ్యాసం, పలు సౌకర్యాలు, తదితర అంశాలపై నేరుగా బాలికలతో చర్చించారు. పలువురు ఇంటర్ మొదటి సంవత్సరం బాలికలు.. గదుల కొరతతో ఇబ్బందిగా ఉందని, నూతనంగా నిర్మాణం చేపడుతున్న కళాశాల భవనాన్ని త్వరితగతిన పూర్తిచేసి అవసరం మేరకు సౌకర్యాలను సమకూర్చాలని బాలికలు విన్నవించారు. చలి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వేడి నీరును సమకూర్చేలా ఏర్పాటు చేయాలని పలువురు బాలికలు విన్నవించారు. కార్యక్రమంలో గురుకుల ఎస్ఓ, సిబ్బంది ఉన్నారు.



# పీర్లగుట్టపై కమ్యూనికేషన్ రిపీటర్ భవనం

**వనపర్తి బ్యూరో నవంబర్ 21 జనం సాక్షి**

ఆధునిక పోలీసింగ్‌కు పీర్లగుట్ట కమ్యూనికేషన్ నెట్‌వర్క్ మరింత బలోపేతం చేస్తుందని, పోలీసు కమ్యూనికేషన్ నెట్‌వర్క్ బలోపేతానికి ఇది ఒక కీలకమైన ప్రాజెక్టు అని శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి పీర్ల గుట్ట పై కమ్యూనికేషన్ రిపీటర్ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడు తూ వనపర్తి జిల్లాలో ప్రజలకు మరింత భద్రతను అందించ దానికి పోలీస్ విభాగంలో ఆధునిక సదుపాయాలు అవసరం రూ.72 లక్షల వ్యయంతో కమ్యూనికేషన్ రిపీటర్ భవనం నిర్మాణం ప్రారంభమ వడం వనపర్తికి ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ వసతి ద్వారా పోలీసులు వేగవంతంగా స్పందించి ప్రజలకు దగ్గరవు తారనీ అన్నారు. అభివృద్ధి ప్రతిచోటా కనిపించేలా ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ పోలీసింగ్‌లో కమ్యూనికేషన్ వ్యవస్థ బలంగా ఉండటం అత్యంత అవసరం అన్నారు. తెలంగాణ పోలీసు హౌజింగ్ బోర్డు వల్ల దీనికి మరింత బలం లభిస్తోందన్నారు. పీర్ల గుట్టపై నిర్మించబడుతున్న ఈ రిపీటర్ భవనం జిల్లా మొత్తం కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను ఆధునికరించడంలో కీలక పాత్ర పోషిస్తుందనీ, అత్యవసర సేవల్లో ఇది మరింత వేగాన్ని, ప్రజా భద్రతలో అధిక నాణ్యతను తీసుకొస్తుందని అన్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ పోలీసు కమ్యూనికేషన్ అనేది శాంతి భద్రతల పరిరక్షణలో అత్యంత కీలకమైన విభాగమని వివరించారు. జిల్లాలోని పలు దూర ప్రాంతాలు, అటవీ ప్రాంతాలలో సిగ్నల్ సమస్యలను అధిగమించడానికి, అత్యవసర పరిస్థితుల్లో కమ్యూనికేషన్ స్పష్టతను పెంచడానికి ఈ రిపీటర్ భవనం అత్యంత మద్దతునిస్తుందని తెలిపారు. అత్యాధునిక సాంకేతికతతో రూపొందిస్తున్న ఈ భవనం పూర్తి స్థాయి రేడియో కమ్యూనికేషన్ కవరేజ్ మెరుగుపరచి, పోలీసులు స్పందించే వేగాన్ని గణనీయంగా పెంచుతుందని అధికారులు పేర్కొన్నారు. వనపర్తి జిల్లా పోలీసింగ్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లడానికి ఈ రిపీటర్ నూతన భవనం భారీ మార్పును తీసుకువస్తుంది. తెలంగాణ పోలీసు హౌసింగ్ బోర్డు అందించిన 72 లక్షల నిధులు జిల్లా పోలీసింగ్‌కు సాంకేతికంగా బలాన్నిస్తాయి. ప్రజలకు మరింత చేరువగా, వేగంగా సేవలందించడానికి ఈ ప్రాజెక్ట్ ఒక కీలక మైలురాయని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్, శ్రావ్య, మార్కెట్ కమిటీ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి ఎమ్మార్వో, రమేష్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ ఎఈ, అనిల్ శాస్త్రి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సారే పంపిణీ









వస్తాయని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగింది. పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు,ఆర్టీసీ బస్సులకు యజమానులు,మహిళా శక్తి క్యాంటీన్ లు,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు ,సన్న బియ్యం,వంటి అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి మహిళలు ఏదైనా పని మీద వనపర్తి పట్టణానికి వస్తే సేద తీరడానికి, మహిళల సమస్యల పై చర్చించుకోడానికి రూ. 5 కోట్ల వ్యయంతో జిల్లా మహిళా సమాఖ్య భవనం నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుంది. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి, గ్రామానికి రోడ్లు, సీసీ రోడ్లు వేయించడమే కాకుండా అన్ని విధాలైన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రతి ఒక మహిళకు ఉచిత చీర ఇవ్వడం చాలా సంతోషం కలిగిస్తుం దన్నారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకు రుణాలు మహిళా సంఘం సభ్యులు చాలా చక్కగా బాధ్యతతో తిరిగి చెల్లిస్తారని, అందుకే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయి ఇళ్లు కట్టుకోడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి మహిళా సంఘం ద్వారా బ్యాంకు రుణం ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 105 మంది మహిళలకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోడానికి రుణాలు ఇప్పించినట్లు తెలిపారు. ఇంకా ఎవరికైనా అవసరం ఉంటే సంఘం సభ్యులు ఇప్పించాలని సూచించారు .మహిళా సంఘాలకు పెబ్బేరులో పెట్రోల్ బంక్, మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. జగత్ పల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవం చేసిన శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ పెద్దమందడి మండలం, జగత్ పల్లి గ్రామ పంచాయతీలో జాతీయ ఉపాధి హామీ నిధులు రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని శాసన సభ్యులు , జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి మంజూరు చేసిన రాజానగరం దేవాలయం నుండి పెద్దమందడి వరకు రెండు వరసల రోడ్డు పనులకు భూమి పూజ ముఖ్య మంత్రి ఎ రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా రాజనగరం నుండి పెద్దమందడి వరకు రూ. 40 కోట్ల వ్యయంతో మంజూరు చేసిన రెండు వరుసల రోడ్డు కు శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ తో కలిసి భూమి పూజ చేశారు. రోడ్డు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి సాధ్యమైనంత త్వరగా రోడ్డు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్, అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ, తహసిల్దార్ పాండు ఎంపీడీవో పరిణత, జిల్లా మహిళా సమాఖ్య చైర్మన్ స్వరూప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టన్న, వెంకటస్వామి, ఐ. సత్యా రెడ్డి, రఘు ప్రసాద్, ఎ పి.యం సక్రూ నాయక్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితులకు ప్రభుత్వం అండ

స్థలం సౌకర్యాలతో ఉండాలని, పునరావాస చర్యలు ఆలస్యం కాకూడదని, విద్య, ఆరోగ్య, రవాణా వంటి మౌలిక వసతులు సమీపంలో ఉండాలని కోరినట్లు పేర్కొన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రతీ అర్హుడికి తప్పకుండా వర్తించే విధంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల కోరికలకు అనుగుణంగా అనువైన స్థలాన్ని ఎంపిక చేయడానికి ప్రభుత్వం అందుబాటులో ఉన్న భూములను పరిశీలిస్తోందని కలెక్టర్ తెలిపారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, ఆరోగ్య పథకాలు, రైతు బంధు, పెన్షన్లు వంటి పథకాలు ప్రతి అర్హుడికి అందేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపడతామని చెప్పారు. ముంపు ప్రాంత గ్రామాల పునరావాసం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతైన అంశమని, గ్రామస్థులకు ఎలాంటి నష్టం లేకుండా ప్రతి కుటుంబం సురక్షితమైన కొత్త ప్రాంతంలో మెరుగైన వసతులతో కొత్త జీవితం ప్రారంభించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. పంట నష్టం వల్ల రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునే చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. నష్టపోయిన పంటలకు పంటనష్టం పరిహారం అందేలా ప్రత్యేక నివేదికలు పంపించామని, రైతులకు తక్షణ ఉపశమనం కలిగించే చర్యలను ప్రభుత్వం త్వరగా అమలు చేస్తుందనే, వర్షాలు, వరదలతో ప్రభావితమైన ప్రతి రైతుకూ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగత వ్యాపారాలు, చిన్న వ్యాపారాల వల్ల నష్టపోయిన వారు కూడా స్వయంగా వచ్చి తమ సమస్యలను వివరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో మాధవి, అచ్చంపేట తాహసిల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు ఆయా ముంపు గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

# సత్యసాయి సేవలు అమోఘం

మాట్లాడుతూ సత్య సాయి శత వర్ష జయంతి వేడుకల సందర్భంగా విద్యార్థుల సంక్షేమం కోసం సత్యసాయి సేవా మెదక్ వారు సేవా భావంతో చీరలు ,దుప్పట్లు , రగ్గులు అందించారని, ఏ పాఠశాలలో అయితే అవసరం ఉన్నావో ఆ పాఠశాల విద్యార్థులకు అవసరమయ్యే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా స్థలాల జిల్లా అధ్యక్షులు శిరిగ ప్రభాకర్,బాధ్యులు నగేష్,సత్యనారాయణ, అగ్య,మనస్విత,ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి



పూర్తి చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తులలో ప్రభుత్వ భూములు లేదా కాలువలకు సంబంధించిన అంశాలు ఉంటే సర్వేయర్లు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీంచి నివేదిక సమర్పించాలన్నారు. దరఖాస్తులను తిరస్కరించే ముందు స్పష్టమైన కారణాలను తెలియజేస్తూ రిజెక్ట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయం లో ఆదాయం,కుటుంబ ధ్రువీకరణ,కుల ధ్రువీకరణ తదితర సర్టిఫికెట్లు నిర్ణీత సమయంలో జారీ చేయాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ఎఫ్-లైన్ పిటిషన్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. తహసిల్దార్లు తమ పరిధిలోని పాఠశాలలు, వసతి గృహాలను సందర్శిస్తూ ఉండాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాలు అందిస్తున్నారా లేదా పరిశీలిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులను సరిగా మార్గనిర్దేశం చేసి చదువులో మంచి ఫలితాలు సాధించే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ.అలివేలు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీ రామ్ చందర్,అన్ని మండలాల తహశీల్దార్లు,రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.